
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 292 | హైదరాబాద్ | సోమవారం | 08 -07 - 2024 | పేజీలు: 8 | రూ.4/-






● తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం అవసరం ● ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ ● ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారం ● విభజన కంటే వైసీపీ పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ ● ఏపీ, తెలంగాణ అభివృద్ధే టీడీపీ ధ్యేయం ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## ఏపీ, తెలంగాణ
# నాకు రెండు కళ్లు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** ఏపీలో విజయానికి తెలంగాణ టీడీపీ శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ టీడీపీ శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన.తెలంగాణలో అధికారంలో లేకున్నా వివరాలు 2లో



## ‘లెటర్ వార్ కంటిన్యూ’.. సీఎంకు హరీష్ రావు మరో లేఖ



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:**రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పుతోందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. ఆదివారం ప్రభుత్వ విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ రెడ్డికి బహింగలేఖ రాశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. పాఠశాల విద్య మొదలుకొని ఉన్నతవిద్య వరకు సర్వతోముఖాభివృద్ధికి వివరాలు 2లో

# మౌలిక సదుపాయాలతో ఫార్మా రంగం మరింత వృద్ధి

● రాబోయే బల్క్ డ్రగ్ పార్కులో సౌకర్యాల కల్పనకు కేంద్రం సహకారం
● ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ 73వ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:**రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఫార్మ వంటి రంగాల్లో మరింత వృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం 15 వేల కోట్లను కేటాయించిందని గుర్తు చేశారు. రాబోయే బల్క్ డ్రగ్ పార్కులో కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ని పెంచడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భారతీయ ఫార్మ రంగం అంతర్జాతీయ ప్రమాణాలను అందుకునేలా ఫార్మస్యూటికల్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ అసిస్టెన్స్ స్కీం దోహదపడుతుందని ఆయన సూచించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఆదివారం జరిగిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ 73వ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఫార్మా పరిశ్రమకు చెందిన రీసెర్చ్ అండ్ డెవెలప్ మెంట్, క్వాలిటీ కంట్రోల్, అస్యూరెన్స్, మార్కెటింగ్ రెగ్యులేటరీ వంటి వివిధ విభాగాలకు ప్రాతినిధ్యం వహించే 50 వేల మంది ఫార్మసీ ప్రొఫెషనల్ పాల్గొన్న ఈ సమావేశంలో తాను మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. హైదరాబాద్ ను ఫార్మసీ హబ్ గా మార్చిన ఫార్మా ఇండస్ట్రీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనదేశ ఎగుమతుల్లో ఫార్మా ఉత్పత్తులే ఐదో అతి పెద్ద కమాడిటీగా ఆయన స్పష్టం చేశారు. ఎగుమతుల్లో ఐదు శాతం కన్న ఎక్కువ వాటా ఈ ఫార్మా రంగానిదేనని తెలిపారు. భారతీయ ఫార్మస్యూటికల్ ఉత్పత్తులు నాణ్యతలో, అన్ని విధాల చాలా బెస్ట్ అని ఇప్పటికే రుజువవుతున్నదని అన్నారు. వివరాలు 2లో

# రేవంత్, చంద్రబాబు భేటీపై వెంకయ్య నాయుడు ఇంట్రెస్టింగ్ ట్వీట్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుల భేటీపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పందించారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు.“రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అన్ని అంశాల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భేటీ కావడం ఒక మంచి ముందడుగు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి ఉభయ రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై వీలైనంత త్వరలో అంగీకారానికి వస్తారని ఆశిస్తున్నాను” అని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ప్రజా భవన్‌లో చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికిన ఫొటోను ట్యాగ్ చేశారు.కాగా, గత పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారమే ఏజెండాగా రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు శనివారం భేటీ అయిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదిగా జరిగిన ఈ భేటీ దాదాపు రెండు గంటల పాటు జరిగింది. ఈ భేటీలో విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, అధికారులు డిస్కస్ చేశారు. అనంతరం విభజన సమస్యల పరిష్కారం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు రాష్ట్రాల మధ్య ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసుకునేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# బోనమెత్తిన గోల్కొండ కోట

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** ప్రఖ్యాత గోల్కొండ కోటలో ఆషాడ బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు ఉదయం ఐదున్నర గంటలకు రాష్ట్ర కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గోల్కొండ కోటకు భక్తులు భారీగా తరలివచ్చారు. పోతరాజుల పూనకాలతో గోల్కొండ కోట మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో గోల్కొండ కోటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం జగదాంబికా మహంకాళి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోటపైకి తీసుకెళ్లనున్నారు. ఇప్పటికే వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో జగదాంబికా మహంకాళి అమ్మవార్లను వేడుకుంటున్నారు.



# రథయాత్ర వేడుకలకు హాజరైన రాష్ట్రపతి ముర్ము



**తెలంగాణ వీణ/పూరీ,జులై 7:** పూరీలో జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభమయింది. వేరువేరు రథాల్లో కొలువుతీరిన జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రల ఉత్సవ విగ్రహాలను పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి, ఆయన శిష్యబృందం దర్శన అనంతరం, పూరీ రాజు బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన తరువాత సాయంత్రం 5:20 గంటలకు ఈ యాత్ర ప్రారంభమయింది.ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఒడిషా గవర్నర్ రఘుబర్ దాస్, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. రథాల ముందు కళాకారుల బృందాలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ముందుకు సాగాయి. ఈ యాత్ర కోసం పూరీ పట్టణానికి దాదాపు 10 లక్షల మంది తరలివచ్చి ఉంటారని అంచనా. అలాగే, 53 ఏళ్ల తరువాత ఈ రథయాత్రను రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు.

# లోకో పైలెట్ల సమస్యలను పార్లమెంట్‌లో ఎలుగెత్తుతాం : రాహుల్ గాంధీ



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జులై 7:** లోకో పైలెట్ల దుస్థితిపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. లోకో పైలెట్ల హక్కులను, పని పరిస్థితులను మెరుగు పరిచేందుకు పార్లమెంట్‌లో ఇండియా ఫోరం తన గళాన్ని ఎలుగెత్తుతుందని చెప్పారు.‘ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ హయంలో లోకో పైలెట్ల జీవితపు రైలు పూర్తిగా పట్టాలు తప్పింది’ అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఇటీవల తాను లోకో పైలె ట్లలతో మాట్లాడిన వీడియోను రాహుల్ పోస్టు చేశారు. రోజుకు 16 గంటలు వేడిగా ఉండే క్యాబిన్లల్లో లోకో పైలెట్లు పని చేయవల్సి వస్తోందని అన్నారు. ‘కోట్లాది మంది ప్రయాణీకులు ఆధారపడే ఉద్యోగులకు తమ జీవితాలపైనే నమ్మకం లేదు. లోకో పైలెట్లకు పని గంటలపై పరిమితి లేదు. వారికి సెలవులు కూడా లేవు. మూత్ర విసర్జన వంటి కనీస సౌకర్యాలు కూడా లేవు’ అని అన్నారు.

# మౌలిక సదుపాయాలతో ఫార్మా రంగం మరింత వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కరోన కష్టకాలంలో భారత దేశం యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్ తయారు చేసి యావత్ ప్రపంచానికి అందజేసిందని గుర్తు చేశారు. భారత దేశం దాదాపు 75 మిలియ దోసుల వ్యాక్సిన్ ను 94 దేశాలకు, ఐక్య రాజ్య సమితికి చెందిన రెండు ఎంటిటీలకు అందజేయడంతో భారత్ విశ్వబంధుగా ప్రపంచంలో కీర్తి పొందిందని కొనియాడారు.అందుకే ఈ 73 వ సమావేశంలో ప్రపంచంలో భారతీయ ఫార్మా రంగం యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తుందని, వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం ఫార్మా పరిశ్రమ మద్దతు చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మనది ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కాగా త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది లక్ష్యమని అన్నారు. 2027 నాటికి భారత్‌ను ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకల్పంతో అద్భుతమైన మౌలిక సదుపాయాల కల్పనకోసం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం దేశంలో 74 ఆపరేషనల్ విమానాశ్రయాలు ఉండగా, రవాణా, హైవే బడ్జెట్ కేటాయింపులు చూస్తే 2014 తర్వాత 500 శాతం పెరిగాయని అన్నారు. మన నేషనల్ హైవే నెట్ వర్క్ 2014 లో 91.287 కిలోమీటర్లు ఉంటే ఇప్పుడు లక్షన్న కిలోమీటర్లకు అంటే 60 శాతం పెరిగిందని అన్నారు. రైల్వే శాఖ దాదాపు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్స్ నిర్మాణం తలపెట్టింది.దేశం విద్యుత్ డిమాండ్ 2013-.14 లో 136 గిగా వాట్స్ ఉండేదని, 2023 నాటికి 244 గిగా వాట్స్ అంటే 508 శాతం పెరిగిందని అన్నారు. భారత ఫార్మా పరిశ్రమ శక్తిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 12 కోట్ల కుటుంబాలకు 5 లక్షల రూపాయల వరకు వైద్య బీమా కల్పిస్తున్నామని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల వల్ల ప్రజలకు 50 నుంచి 90 శాతం తక్కువ ధరకు మందులు అందిస్తున్నామని కేంద్రమంత్రి వివరించారు. ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, దానికీ తమ ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. ఫార్మా పారిశ్రామిక వర్గాలు హైదరాబాద్‌లో ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఖచ్చితంగా ఈ విషయాన్ని ప్రధానమంత్రి మోడీ దృష్టికి తీసుకెళ్లి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

# కేంద్రంతో కర్ణాటక ప్రభుత్వం అనవసరంగా గొడవకు దిగుతోంది: హెచ్‌డీ కుమారస్వామి




**తెలంగాణ వీణ/కర్నాటక,జులై 7:** కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో అనవసరంగా గొడవకు దిగుతోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆరోపించారు.ఈ ధోరణి వల్ల ప్రయోజనాలు శూన్యమని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ నాయకత్వం తనపై నమ్మకం ఉంచిందని, వారి అంచనాలకు తగినట్టు పని చేయాలని భావిస్తున్నట్టు కుమారస్వామి పేర్కొన్నారు. అయితే, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో అనవసరంగా వివాదం దిశగా కొనసాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వాన్ని అటువంటి వైరం సహాయం చేయదని, కేంద్రం ప్రభుత్వంపై బురద చల్లడం వల్ల ప్రయోజనం ఉండదు, చర్చించేందుకు రావాలని అభ్యర్థిస్తున్నట్టు చెప్పారు.పీటీఐ మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో రాష్ట్ర ప్రయోజనాలు పొందవచ్చు. కానీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు కేంద్రంపై బహిరంగంగా విమర్శలు చేస్తూ, అనవసరంగా చిక్కులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయి.కర్ణాటకకే తన ప్రాధాన్యత ఉంటుం దని, అయితే దేశం మొత్తం కేంద్ర మంత్రిగా దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఇదే సమయంలో ప్రధాని తనకు ఉక్కు, భారీ పరిశ్రమలు వంటి రెండు సున్నితమైన శాఖలను అప్పగించారు. వాటిపై అధ్యయనానికే కనీసం 3 నెలల సమయం పడుతుంది. కేంద్ర ప్రభుత్వంలో పనిచేయడం తొలిసారి అని, నేర్చుకోవాల్సింది చాలా ఉందని కుమారస్వామి వెల్లడించారు.

# హైదరాబాద్లో భారీగా బంగారం స్వాధీనం..!

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** హైదరాబాద్లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బంగారం విలువ బహిరంగ మార్కెట్లో రూ.2.9కోట్ల వరకు ఉంటుందని అధికారులు ఆదివారం తెలిపారు.కోల్కతా నుంచి హైదరాబాద్కు బస్సులో బంగారాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. బంగారం నాలుగు కిలోల వరకు ఉంటుందని డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు పేర్కొన్నారు. అక్రమంగా బంగారాన్ని పలువురు వ్యక్తులు తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు అధికారులు స్వాధీనం వలవేసి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఇద్దరు వ్యక్తులు బట్టల్లో దారి స్మగ్లింగ్ చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 3,982.25 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని.. బంగారం విలువ రూ.2.9కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులపై కస్టమ్స్ చట్టం కింద అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

# సింగరేణిని బొందపెట్టేందుకే కిషన్‌రెడ్డి బొగ్గు మంత్రిత్వశాఖ : కొప్పుల ఈశ్వర్




**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సింగరేణిని బొంద పెట్టేందుకు కిషన్‌రెడ్డికి బొగ్గు మంత్రిత్వశాఖ పదవిని ప్రధాని మోదీ ఇచ్చారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. పెద్దపల్లిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకున్నారని తెలిపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వేలం కార్యక్రమంలో పాల్గొనబోతున్నారన్నారు. సింగరేణి విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని నమ్మించేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు విఫల ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ కొంగుబంగారం సింగరేణి సంస్థ అని, అది కేవలం ఒక కంపెనీ కాదని తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడి అన్నారు. దక్షిణ భారతానికే వెలుగురేఖ అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఆరుజిల్లాల్లో విస్తరించి ఉన్న సంస్థ సింగరేణి అన్నారు. లక్షలాది మంది గ్రామీణ నిరుపేదలకు జీవితాన్ని ఇచ్చిన సంస్థ అన్నారు.

## ప్రైవేటుపరం చేసేందు దుర్మార్గమైన ఆలోచన

అనేక పరిశ్రమలకు ఈ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డ సంస్థ సింగరేణి అన్నారు. 133 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థలో లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రముఖంగా నిలిచిన సంస్థ సింగరేణి అన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తూ ఒకనాడు తీవ్రమైన నష్టాల్లో ఉన్నటువంటి కార్మికులు, యాజమాన్యం సమష్టి కృషితో అనేక సంవత్సరాలుగా లాభాలను ఆర్జించిన సంస్థ సింగరేణి అన్నారు. గత సంవత్సరంలో కూడా 32శాతం లాభాల వాటాను శ్రామికులకు అందించిన సంస్థ సింగరేణి అని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ సింగరేణి సంస్థ లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ కూడా ప్రైవేటుపరం చేయాల్సి దుర్మార్గమైన ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. ఎప్పుడైనా నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం, వేలం వేయడం చేస్తామన్నారు.

## తెలంగాణ ప్రయోజనాలను కాపాడిన నేత కేసీఆర్

ఇక్కడ లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్న బొగ్గు గనులను ఆయా ప్రభుత్వాల విన్నపం మేరకు ఆ రాష్ట్రాలకే వదిలి వేయడం జరుగుతుందని.. ఒడిశా, తమిళనాడు గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసమే వదిలివేయాలన్నారు. గతంలో నుంచి కోరడం జరుగుతుందని.. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన ఏ ఒక్క బొగ్గు గనిని కూడా ప్రైవేట్ పరం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిన నాయకుడు కేసీఆర్ అన్నారు. మెడపై కత్తిపెట్టినా వేలం జరగకుండా అడ్డుకున్నదని.. సింగరేణి బలపడితే కార్మికులు బలపడ తారన్నారు. సింగరేణి బలపడితే రాష్ట్రం బలపడు తుందన్నారు. అయినప్పటికీ మన ప్రధాని నరేంద్ర మోదీ నిన్నగాక మొన్న బాధ్యతలు తీసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## కొత్త పద్ధతికి కిషన్‌రెడ్డి శ్రీకారం

దేశంలో ఉన్న అనేక గనులతో పాటు సింగరేణి బొగ్గు గనులను కూడా వేలం వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకర మన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్వయంగా హైదరాబాద్‌లో బొగ్గు గనుల వేలం పెట్టి దుర్మార్గమైన కొత్త పద్ధతికి శ్రీకారం చుడు తున్నారన్నారు. వేలంపాట ద్వారా గనులు కేటాయించవద్దంటూ 8 డిసెంబర్ 2021న కేంద్రానికి కేసీఆర్ లేఖ రాశారని తెలిపారు. ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉందని చెప్పారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సింగరేణిని బొంద పెట్టడానికే కిషన్ రెడ్డికి బొగ్గు శాఖ మంత్రి పదవి ఇచ్చినట్టున్నడు మోదీ అంటూ విమర్శించారు. రేపు జరిగే 90 బొగ్గు బావుల వేలంలో సింగరేణి సంబంధించిన శ్రావణపల్లి కూల్ బ్లాక్ కూడా ఉందని.. ఇది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. రాష్ట్రం నుంచి ఒకరు కేంద్రమంత్రి అయితే మనకు ఏదైనా ప్రాజెక్టు రావాలని.. ఉన్నది అమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఏపీ, తెలంగాణ నాకు రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు టిడిపి జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు టీడీపీ శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డానన్నారు. నాలెడ్జి ఎకానమీకి టీడీపీ హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివృద్ధిని కొనసాగించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కృతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివృద్ధే టీడీపీ ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమ వుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైసీపీ పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ అని చంద్రబాబు అన్నారు.

## మళ్ళీ సుపరిపాలన చూస్తారు..

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్ కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్ తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తానని,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు ఫలప్రదంగా జరిగాయన్నారు. విభజన వలన కంటే జగన్ పాలనతో ఏపీ ఎక్కువ నష్టపోయిందని, ఏపీలో కూటమి రాకపోయి ఉంటే తెలంగాణకు ఆంధ్రకు వంద శాతం తేడా ఉండేదన్నారు. తెలంగాణలో యువతకు, చదువుకున్న వారికి నాయకత్వం అప్పగిస్తామని, తెలంగాణ గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని చంద్రబాబు అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒకస్థాయికి వచ్చేసిందని, తలసారి ఆదాయంలో తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర కంటే ముందుందన్నారు. తెలంగాణను తర్వాత స్థాయికి తీసుకెళ్ళటానికి ఇక్కడ నాయకులకు అవకాశముందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బందుల నుంచి గట్టెకించే బాధ్యత తనదన్నారు. పక్క రాష్ట్రంతో గొడవలు పెట్టు కుంటే అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకుందామని, రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు తనకు తెలుసునని చంద్రబాబు అన్నారు. విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, అభివృద్ధి కోసం ఐక్యమత్యంతో పని చేద్దామని సూచించారు. జై తెలంగాణ నినాదంతో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగం ముగించారు.

## కార్యకర్తల కేరింతల నడుమ ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు

టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు వచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా జై తెలుగుదేశం, జై చంద్రబాబు నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. కార్యకర్తలు, అభిమానుల కేరింతల నడుమ ఎన్టీఆర్ భవన్‌కు సీఎం చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీడీపీ నేతలు చంద్రబాబును ఘనంగా సన్మానించారు. తర్వాత తెలంగాణ నేతలతో ఆయన భేటీ అయ్యారు. టీటీడీపీ నూతన అధ్యక్షుడు, పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, సభ్యత్వ నమోదుపై చర్చలు జరిపారు. అనంతరం కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

# 'లెటర్ వార్ కంటిన్యూ'.. సీఎంకు హరీష్ రావు మరో లేఖ

(మొదటి పేజీ తరువాయి)



ప్రాధాన్యమిచ్చారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, అరకొర వసతులు, టీచర్లు, పాఠ్యపుస్తకాలు, దుస్తులు, తాగునీటి కొరత, వేతనాల చెల్లింపు ఆలస్యం వంటి సమస్యలు విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని మండిపడ్డారు.రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యమిస్తున్నారు తప్ప, ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల సమయంలో కొత్తగా చేసిందేమీ లేదని, గత ప్రభుత్వం చేస్తున్నవి కొనసాగించడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలన టీచర్లకు, విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద విధులు నిర్వర్తిస్తున్న 54,201 మంది కుక్ కమ్ హెల్పర్లకు 7 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, భోజన బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఎస్జీటీల బదిలీల నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పడ్డ సుమారు 9 వేల ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ సరఫరా చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తామన్న సిబ్బందిని వెంటనే నియమించాలని, విద్యార్థులకు ఒక్క జత బట్టలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, రెండు జతల బట్టలు అందించాలని, విద్యార్థుల ఆకలి తీర్చే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని, సర్వశిక్షా అభియాన్, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో అంధకారం అలుముకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యావ్యవస్థను ఇన్ని సమస్యలను చుట్టుముట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరం అన్నారు. భావిభారత పౌరులను తయారుచేసే పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేయడం విద్యాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పాఠశాల విద్యను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని లేఖలో డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేగా ఓడినందుకు హ్యాపీగా ఉన్నా: జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఓడినందుకు చాలా ప్రశాంతంగా ఉన్నానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తాను ఓడిపోయానని బాధపడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో మన ప్రభుత్వమే అధికారంలో ఉందని కావాల్సిన పనులు జరుగుతాయని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ సంగారెడ్డి ప్రజలకు జవాబుదారీగా ఉంటానని, రెండు నెలల తర్వాత ప్రతి సోమవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.నా కోసం గాంధీ భవన్‌కు రావొద్దని కార్యకర్తలు, అభిమానులకు ఈ సందర్భంగా జగ్గారెడ్డి సూచించారు. కాగా, గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్ నుండి బరిలోకి దిగిన జగ్గారెడ్డి.. బీఆర్ఎస్ క్యాండిడేట్ చింతా ప్రభాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పవర్ లోకి వచ్చినప్పటికీ సొంత నియోజకవర్గంలో ఓటమి పాలు కావడంతో జగ్గారెడ్డికి మంత్రి పదవి మిస్ అయ్యింది. దీంతో జగ్గారెడ్డి టీపీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# గ్రూప్-1 అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన




**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** గ్రూప్-1 మెయిన్స్కు అర్హత సాధించని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని సీఎం రేవంత్ సూచించారు. జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకొని, విజయం సాధించేవరకు ప్రయత్నాన్ని విరమించనివారు ఎప్పటికైనా విజయతీరాలకు చేరతారని అన్నారు. మెయిన్స్కు అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తుది పరీక్షలో విజయం సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేసీఆర్ వార్నింగ్...



**తెలంగాణ వీణ/హైదారాబాద్, జులై 07:** చంద్రబాబు నాయుడు తెలంగాణపై ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఇంచ్ భూమి కూడా వదలం ఒక్క రూపాయి కూడా వదలం.. రేవంత్ రెడ్డి నా శిష్యుడే అనుకుంటే అది మీ వ్యక్తిగతం చంద్రబాబు కానీ తెలంగాణ ప్రజల నాలుకోట్ల జనాభా ఉన్నది చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి ఇద్దరు బిజినెస్ లు చేసుకోవచ్చు ..కానీ తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ కు ఎలాంటి హక్కు ఏ సమస్యలు వచ్చినా వదిలే ప్రసక్తే లేదు ఇద్దరు ముఖ్యమంత్రులు కావచ్చు కానీ ఉద్యమం చేసిన తెలంగాణ సాధించిన కథానాయకుడు సింహం కేసిఆర్ రెస్ట్ తీసుకుంటున్నారు సింహం మళ్లీ వస్తాడు తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్కు ఎన్ని తీసుకెళ్లిన మళ్లీ మిత్తితో సహా వసూలు చేస్తాడు తెలంగాణ రథసారథి కేసీఆర్.

## విలువలు, నిజాయితీ లేని పార్టీ బీఆర్ఎస్: మంత్రి జూపల్లి



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** బీజేపీకి పార్లమెంటులో కేసీఆర్ అనేక అంశాల్లో మద్దతు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ప్రతి సందర్భంలో రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లు గెలిచి కేసీఆర్ ప్రధాని అవ్వాలని కలలు కన్నారని అన్నారు. కేసీఆర్ మంచిగా పరిపాలిస్తే కాంగ్రెస్కు ప్రజలు ఎందుకు అధికారం ఇచ్చారు? ప్రజలు ఎక్కడైనా తప్పు చేస్తారా?ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేశారా? దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ సీఎం అయ్యారు. రాహుల్గాంధీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నేతలకు ఉందా? విలువలు, నిజాయతీ లేని పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ చాలా నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయింది" అని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.

## 2 వరకు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ.. ఎల్లో అలెర్ట్ జారీ..!

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:**తెలంగాణలో ఆదివారం నుంచి ఈ నెల 12 వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది. ఆదివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో భారీ వర్షాలుపడుతాయని.. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడే సూచలున్నాయని పేర్కొంది. ఈ నెల 12 వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే సూచనలు ఉన్నాయని వివరించింది. దాంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది.



## వాహనదారులు తస్మాత్ జాగ్రత్త



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7 :** తెలంగాణలో ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరం అయ్యాయి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించితే.. ఇష్టమొచ్చినట్లు వాహనం నడుపుతామంటే ఇక కుదరదు. రూల్స్ అతిక్రమించి రోడ్లపై వాహనాలు నడిపోతే ఇక నుంచి జేబుకు పెద్ద కన్నం పడుతుంది. అతిగా రూల్స్ అతిక్రమిస్తే జైలుపాలు కూడా అయ్యే పరిస్థితి రావొచ్చు. లేదా లైసెన్స్ రద్దు కావొచ్చు. కొత్త ట్రాఫిక్ రూల్స్ ఇవే... సాధారణ నేరం – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.500 రెడ్ లైట్ ఉల్లంఘన – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.500 అథారిటీ ఆదేశాలను ధిక్కరించడం – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.2,000 లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 అతివేగం – మునుపటి జరిమానా: రూ.400 – ప్రస్తుత జరిమానా: రూ.1000 ప్రమాదకరమైన డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.1000 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 డ్రంక్ అండ్ డ్రైవ్.. – మునుపటి జరిమానా: రూ.2000 – ప్రస్తుత జరిమానా: రూ.10,000 రేసింగ్, స్పీడింగ్ – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 హెల్మెట్ ధరించకపోవడం – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.1000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు సీట్బెల్ట్ ధరించకపోవడం – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.1000 అత్యవసర వాహనాలను అడ్డుకుంటే.. – మునుపటి జరిమానా: నిర్దిష్ట జరిమానా లేదు – ప్రస్తుత జరిమానా: రూ.10,000 బైక్పై ట్రిపుల్ రైడింగ్ – ప్రస్తుత జరిమానా: రూ.1,200 ద్విచక్ర వాహనాలపై ఓవర్లోడ్ – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.2,000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు. ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.1,000 – ప్రస్తుత జరిమానా: రూ.2,000

## ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ**







**తెలంగాణ వీణ/సంగెం, జులై 07 :** సంగెం మండలం నల్లబెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ కలిసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్సి ఎస్టి బీసి వర్గాల ప్రజలు నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో జనాభా తమాషా ప్రకారం సమాన వాటా ఉండాలని 1994 జులై 07న ప్రకాశం జిల్లా ఈదిమూడి అనే గ్రామంలో 20 మంది యువకులతో మొదలుపెట్టిన ఉద్యమం అంచలంచలుగా గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్)మాదిగ, ఉపకులాల ప్రజల కోసం ఏర్పాటు చేసుకున్న సంఘమైనప్పటికీ మందకృష్ణ మాదిగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజల కొరకై ఆరోగ్యశ్రీ,వృద్ధుల వితంతువుల పెన్షన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ల పెంపు,తెల్ల రేషన్ కార్డు బియ్యం కోటా పెంపు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కాపాడుకోవటం మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టడం కొరకై 39 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం,ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సబ్బండ వర్గాల ప్రజల కొరకై ఉపయోగపడే అనేక సంక్షేమ సాధించి పెట్టిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాట్లాడారు.దానిలో భాగంగా నల్లబెల్లి గ్రామంలో సబ్బండ వర్గాల కులస్తులతో ఘనంగా 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకను నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో.... మాజీ సర్పంచ్ లు మామిడాల సుదర్శన్,కొట్టం రాజు,మామిడాల నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీ, పొన్నల వీర భద్రయ్య,కట్ల నరేష్,గ్రామ పెద్దలు మెర్గు సదానందం, గాజె మల్లారెడ్డి, గాజే జనయ్య, ఏడాకుల సంపత్, బైరి సాంబయ్య,మామిడాల మురళీ,భూక్యా వెంకన్న మామిడాల వెంకటేష్,ఇంద్రసేనా,వేల్పుల సుధాకర్, మామిడాల ప్రభాకర్, కాగితాల భిక్షపతి,శ్రావణ్, మడికంటి కుమారస్వామి, మామిడాల పాణి,కృష్ణ, రవీందర్,ప్రవీణ్,కుమార్,వినీల్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ.. ఏపీ సీఎంకు కీలక రిక్వెస్ట్..!



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:**రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధితో ముందుకు పోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు.రెండు రాష్ట్రాలకు మేలు చేకూర్చే జాతీయ రహదారులు, జల వనరులు, రైల్వే లైన్లపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్కు, అక్కడ నుంచి పులిచింతల నాగార్జున సాగర్కు గోదావరి జలాలు తరలింపు భవిష్యత్లో కీలకమని ఏపీ సీఎంకు తుమ్మల వివరించారు. పట్టిసీమ టూ పులిచింతల లింక్తో శ్రీశైలం నీళ్ళు ద్వారా రాయలసీమకు సాగు నీటి కష్టాలు తీరుతాయన్నారు. దీని వలన తెలంగాణకూ మేలు జరుగుతుందన్నారు.సత్తుపల్లి టూ కోవ్వూరు రైల్వే లైన్కు చొరవ చూపాలని కోరారు. పెనుబల్లి టూ కొండపల్లి రైల్వే లైన్ పనులు పూర్తయితే ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరమని తుమ్మల స్పష్టం చేశారు. రైల్వే లైన్తో బొగ్గు రవాణాతో పాటు పుణ్య క్షేత్రాలు సందర్శించే భక్తులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మరోవైపు కొత్తగూడెం టూ పెనుబల్లి రైల్వే లైన్ పూర్తయిందని, దీనికి ఏపీకీ లింక్ చేసేందుకు దృష్టి పెట్టాలని తుమ్మల స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా విడిపోయినా అభివృద్ధిలో కలసి సాగాలని రిక్వెస్ట్ చేశారు. జల వివాదాలు లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో సాగేందుకు చంద్రబాబు అనుభవం ఎంతో దోహదం చేస్తుందన్నారు. భద్రాచలం ఐదు గ్రామాల విలీనం ఆవశ్యకతపై చంద్రబాబు కు వివరించినట్లు తెలిపారు.

## ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు మనదేశం

- అన్ని సంస్కృతులను గౌరవించే గొప్ప సంస్కృతి మనది
- ఇస్కాన్ ఆధ్యాత్మిక సేవలు అభినందనీయం8 గవర్నర్ రాధాకృష్ణన్



**తెలంగాణ వీణ/మేడ్చల్ టౌన్, జులై 7 :**ఆధ్యాత్మికతకు మన దేశం పుట్టినిల్లుగా మారిందని, ఫలితంగా ప్రతీ ఒక్కరు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు.మేడ్చల్ మండలం డబీల్పూర్లో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వామిజగన్నాథ రథయాత్ర ముగింపు కార్యక్రమానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు మన దేశమన్నారు. ప్రపంచంలోని అన్నిమతాల సంస్కృతులను, ఆచారాలకు సముచిత స్థానం కల్పించి వాటిని గౌరవిస్తున్నామన్నారు.ప్రపంచంలోని అన్ని సంస్కృతులను గౌరవించే గొప్ప సంస్కృతి మనదని తెలిపారు. మన పూర్వీకులు మనకు వారసత్వంలో ఇచ్చిన గొప్ప ఆస్తి మన సంస్కృతి అన్నారు. నేటి తరానికి వన సంస్కృతి గురించి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన చరిత్రను, సంస్కృతులకు చిహ్నంగా ఉండే ఆలయాలను మనం కాపాడుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం, యాదాద్రి ఆలయాల గొప్పతనం ఇక్కడి సంస్కృతులకు చిహ్నాలని తెలిపారు. ఇస్కాన్ సంస్థ వారు ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా ప్రపంచ వ్యాప్తంగా తమ సేవలను విస్తరించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి గొప్పతనాన్ని చాటే ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రపంచంలోని పలు భాషల్లో ప్రచురించి అందరికి తెలియజేసే ప్రయత్నం ఇస్కాన్ సంస్థ చేయడం అభినందనీయమన్నారు. మనదేశ ఆధ్యాత్మిక మంత్రోచ్ఛరణలు, భగవద్గీత సారాంశాలను ఇతర ఆధ్యాత్మిక గ్రంథాల గురించి ఆధునిక పద్ధతుల్లో అందరికీ తెలియజేయడానికి ప్రయత్నించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆధ్యాత్మిక కార్యకలాపాలతో పాటు సామా జిక కార్యక్రమాలు చేసి ప్రజలకు సేవలందించడం అభినంద నీయమన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించే సంస్థల్లో ఇస్కాన్ సంస్థ ఒకటి కావడం ప్రశంసనీ యమన్నారు. సంస్థ ప్రారంభించిన అతి తక్కువ కాలంలో ప్రపంచ దేశాల్లో తమ సేవలు విస్తరించడం ఇస్కాన్ సంస్థ గొప్పతనాన్ని చాటుతుందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇస్కాన్ సంస్థవారు డబీల్పూర్ గ్రామంలోని ఇస్కాన్ ఆలయం నుంచి మేడ్చల్ పట్టణం వరకు పెద్దఎత్తున రథయాత్రను నిర్వహించారు. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్రావు, మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్రెడ్డి, బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ మోహన్రెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కొండం ఆంజనేయులు. ఇస్కాన్సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## మన ఇంటి పరిసరాలు శుభ్రం మన ఆరోగ్యం మన చేతుల్లో...

**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం ఇంద్ర నగర్ లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అవేర్నెస్ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, సీనియర్ ఎంటమాలజీ రజిత, జెర్సీ ,డిసి, ఎస్సి, ఏఈ ఎంతమాలాజీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.. ప్రతి ఆదివారం ఉదయం 10.10. నిమిషాలకు ఎంటమాలజీ అవేర్నెస్ ప్రోగ్రాం ఉంటుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని స్థానికులను జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు.. స్థానిక కార్పొరేటర్ శాంతి సాజన్ పాల్గొని ప్రజలు దోమల వల్ల అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో పాత టైర్లు అందులో నిల్వ ఉంచే నీటి ద్వారా దోమలు వృద్ధి చెంది అ దోమలు మనకు కలవడం ద్వారా వ్యాధులు సోకుతాయని కార్పొరేటర్ తెలిపారు.. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.. దోమల వల్ల డెంగ్యూ మలేరియా వ్యాధులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వారోత్సవాల సందర్భంగా ఆల్విన్ కాలని లాస్ట్ బస్టాప్ లో, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి శివాజీ ఆద్వర్యంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై,శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో,నరేందర్ రెడ్డి,కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్,నరసింహ చారి, జిల్లా విశ్వకర్మ సెల్ కో కన్వీనర్ శైలేష్ ఈశ్వరోజు ,బూత్ ప్రెసిడెంట్ విఠల్ , శివ గౌడ్, శివ యాదవ్, రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులూ పాల్గొన్నారు.

## నేరేడ్మెట్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో నేరేడ్మెట్ చౌరస్తా నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు. ప్రతి ఆదివారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల మల్లయ్యకు అభినందనలు తెలిపారు. అనంతరం బాల మల్లయ్య ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసం సత్యం, చంద్రశేఖర్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ కేవల్ నారాయణరెడ్డి, సంఘ సేవకులు షేర్ల అనిల్ , సాయి సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అద్దె బస్సు డ్రైవర్లకు ఆర్టీసీ రిక్రూట్మెంట్లో అవకాశం కల్పించాలి

**- సిఐటీయు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు ను పర్మినెంట్ చేసి నూతనంగా రిక్రూట్మెంట్ జరుగుతున్న డ్రైవర్లకు 50 శాతం అద్దె బస్సు డ్రైవర్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని బస్టాండ్ ఎదుట చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అద్దె బస్సులను నడుపుతూ అతి తక్కువ వేతనాలతో ఆర్టీసీకి సేవ చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే పర్మిట్ చేయాలని నూతనంగా డ్రైవర్ల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా 50 శాతం ఉద్యోగాలు అద్దె బస్సు డ్రైవర్లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అద్దె బస్సు డ్రైవర్లకు అవకాశాలు కల్పిస్తామని ప్రాధాన్యత గుర్తిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వెంటనే అద్దె బస్సు డ్రైవర్లను వారి శ్రమను పరిగణలోకి తీసుకొని పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి.వీరన్న, అద్దె బస్సు యూనియన్ గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్, సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు, కత్తి నరసింహ రావు, ఉపేష్ సంజీవరావు, సతీష్, వీరభద్రం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** అంగన్వాడి కేంద్రాల పని చేసే సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సిఐటియు యుటిఎఫ్ డిమాండ్ చేసింది. టీచర్స్ కు రెండు లక్షలు, హెల్పర్స్ కు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలో భాగంగా ఆదివారం రెండో రోజు కొనసాగిన దీక్ష శిబిరాన్ని సిఐటియు యుటిఎఫ్ నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అంగన్వాడీలతో ప్రభుత్వం పని చేయించుకుని ఉత్తి చేతులతోటి ఎటువంటి పెన్షన్ లేకుండా అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించడం సరైనది కాదని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలను తీసుకువచ్చి వారికి బాత్రూం వచ్చిన టాయిలెట్ వచ్చిన తీసుకెళ్లి కడిగి విద్య బుద్ధులు నేర్పిఈ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను తీర్చిదిద్దినటువంటి ఘనత అంగన్వాడీలదేనే అన్నారు.వారు అడుగుతున్నావి 40 సంవత్సరాలు పనిచేసినటువంటి ఉద్యోగం చేసే సమయంలో చాలీచాలని వేతనాలు ఇవ్వలేదనీ, దిగిపోయేముందన్నా చట్టపరమైన న్యాయబద్ధమైన రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని అడగడంలో న్యాయం ఉందని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు. అంగన్వాడీలా దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.అనంతరం అంగన్వాడి హెల్పర్స్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ అక్టోబర్2023లో 24 రోజులు సమ్మె చేసిన కాలంలో అంగన్వాడీల టెంట్లు దగ్గరకు వచ్చి మాట్లాడినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఇచ్చినటువంటి వారు ఏ ఒక్కటి పరిష్కారం చేయట్లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమ్మె కాలంలో అంగన్వాడీలకు హామీ ఇచ్చిందని ఆ హామీ ప్రకారమే సమ్మెను విరమించామని అలాంటి హామీలను ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చవలసిన అవసరం ఉందన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు వాలంటరీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పిస్తామని ఈ ఒప్పందంతో సమ్మె విరమించామని అన్నారు. సమ్మె కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ డిమాండ్ల అమలు కోసం ఇప్పటికే కమిషనరేట్ ఏ డబ్ల్యూ ఆఫీస్ ప్రాజెక్టుల వద్ద ధర్నాలు అనేకం చేసినప్పటికీ ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం జీవో జారీ చేసేంతవరకు రిలే దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, జి.పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్వాడి జిల్లా నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.విజయశీల. రాంబాయి రిటైర్మెంట్ అయ్యే హెల్పర్స్ తిరుమల బాయమ్మ లక్ష్మీనరసు చిట్టమ్మ నిర్మల ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ వీస్ హెూటల్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** నేరేడ్ మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీ లో ఏర్పాటు చేసిన నూతన స్టార్ట్ వీస్ హెూటల్ ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెూటల్ నిర్వహికులు ఎం సాయి కిషోర్, ఎం వెంకటరమణ, పాండురంగాచారీ, వీరయ్య, శశికాంత్, దీపక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, జి ఎన్ వి సతీష్ కుమార్, చంద్రశేఖర్, గుండా నిరంజన్, కె చెన్నారెడ్డి, యాది, ఇందిరా ప్రియదర్శిని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో నూతన రోడ్లు వేస్తున్న సందర్భంగా ఆ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి డ్రైనేజీ సమస్యలను స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంటనే జలమండలి ఇంజనీర్ శ్రీనివాస్ ని పిలిపించి నూతన రోడ్డు వేసే ముందే డ్రైనేజీ పైపులు వేయాలని ఆదేశించారు.ఎప్పుడైనా నూతన రోడ్లు వేసే ముందు జలమండలి అధికారులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని పనులు చేయాలని లేకపోతే ఇలాంటి సమస్యలే వస్తాయని ఆ సందర్భంలో ఎమ్మెల్యే చెప్పారు.ఆదివారం ఆర్టీసీ కాలనీలో నూతన రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో జలమండలి సిబ్బంది డ్రైనేజీ పైపులైన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇండ్లలో పని చేసే నిరుపేద మహిళా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి: డిజె ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్

**తెలంగాణ వీణ,ఉప్పల్:** నగరంలోని ఆయా ప్రాంతాల్లో ఇండ్లలో పనిచేసే మహిళా కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిజేఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బొజ్జ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఆదివారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో (డీజేఎస్) దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలని బొజ్జ రమేష్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను కార్మికులుగా గుర్తించాలని, డిమాండ్ చేశారు. మహిళలు పని ప్రదేశంలో అనేక రకాల వివక్షకు చిదరింపులకు గురవుతున్నారని వాపోయారు.ఇంటి పని చేసే మహిళలను కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వారికి సామాజిక భద్రత రక్షణ కల్పించాలని కోరారు. మహిళలపై మానసిక శరీరక వేధింపులు అత్యాచారాలు నివారించాలన్నారు.. పనికి తగ్గ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ, గోవా, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్, కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, ఇప్పల పరమేశ్వర్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.





సోమవారం 08 జూలై 2024

తెలంగాణ వీణ

హైదరాబాద్

# సమస్యల పరిష్కారం కోసమే బస్తీ పర్యటన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** బస్తి పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ ఒకటో వార్డు చిన్న తోకట్ట సంజీవయ్య నగర్ బస్తీ లో ఆదివారం బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. అనంతరం చిన్న తోకట్ట లోని శ్రీదేవి పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, సంజీవయ్య నగర్‌లో బస్తీ వాసులందరికీ ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ ని పరిశీలించారు. బస్తీ వాసులందరు కలసి బస్తి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బస్తి పర్యటనలో మీ బస్తి వాసులందరిని కలవడం చాలా సంతోషంగా ఉందని, ఈ బస్తీలో డ్రైనేజ్ సమస్య, రోడ్ల సమస్య, నీటి సమస్య ఉందని , బస్తీ పర్యటనలో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో ఆనంద్ బాబు, బాణాల శ్రీనివాస్ రెడ్డి, ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, ముఖేష్ యాదవ్, వర, క్రాంతి, హరికృష్ణ, మారుతి, వరద రాణి, వందన, అశోక్, యాదగిరి, రామారావు తో పాటు బస్తీ నాయకులు పాల్గొన్నారు..

# దౌర్జన్యంగా తమ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారు....

- భయాందోళనకు గురిచేస్తూ..
- తమ కంపెనీ మూయిస్తామంటూ బెదిరిస్తున్నారు...
- జేసీబీలతో ప్రహరీ గోడ కూల్చివేశారు...




**తెలంగాణవీణ,కాప్రా:** చర్లపల్లి పారిశ్రామికవాడలోని తమ స్థలాన్ని ఆక్రమించుకుంటూ, బెదిరింపులకు పాల్పడుతున్నారనీ ఆర్ఆర్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ నిర్వహకులు ఆర్. రవికుమార్ ఆరోపించారు. ఈ మేరకు చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్-2 ప్లాట్ నెంబరు 161 సమీపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. బాలాజీహీట్ రీడర్స్ కు సబంధించిన 538 గజాల స్థలం ఉంది. అయితే కంపెనీలోని ఓ డైరెక్టర్ జీపీ హెూల్డర్ ఆనంద్ వద్ద 450 గజాల స్థలాన్ని వక్రైడ్ గ్లోబుల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటేడ్ 2009లో కోనుగోలు చేసి రిజస్ట్రేషన్ చేయించుకుంది. అయితే అప్పడికే 50 చదరపు మీటర్ల స్థలం తాము జీపీఓ హెూల్డర్ వద్ద తీసుకుని తాము ఫోజిషన్ ఉన్నామని, ఇందుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయనీ అయితే తమ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు యాప్రాల్ ప్రాంతానికి చెందిన రాజశేఖర్ రెడ్డి రౌడీలతో వచ్చి జేసీబీ సహాయంతో తమ కంపెనీ ప్రహరీ గోడ కూల్చివేసి దౌర్జన్యం చేస్తున్నాడన్నారు. ఈ స్థల వివాదం మల్కాజిగిరి కోర్టులో విచారణలో ఉండగానే అతిక్రమించి తమ స్థలంలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేస్తున్నానన్నారు. ఈ విషయం చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కు 30-12-2022 ఫిర్యాదు చేశామన్నారు. సదరు గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ఏలాంటి ఫొజిషన్ లేకుండానే కొనుగొలు చేసి స్థలం తక్కువగా ఉందంటూ జీపీఓ హెూల్డర్ వద్ద యాభై గజాల స్థలానికి సంబంధించిన డబ్బు తీసుకుని, ఫొజిషన్ లో ఉన్న తమ స్థలం ప్రహరీ గొడ కూల్చివేసి తమ స్థలాన్ని ఆక్రమిస్తోందన్నారు. ఐలా కమిషన్ నుంచి ఏలాంటి అనుమతులు లేకుండానే దౌర్జన్యంగా గత ఆదివారం జేసీబీలతో , రౌడీలను వెంటబెట్టుకుని తమ తమ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు వచ్చారన్నారు. స్థలం సర్వేకు సహకరించకపోగా, తమ స్థలాన్ని ఆక్రమించుకుని, పక్కనే ఉన్న తమ కంపెనీని మూపిస్తానంటూ బెదిరిస్తున్నారని ఆరొపించారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు తగిన న్యాయం చేకూర్చాలనీ, లేని పక్షంలో న్యాయపరంగా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామన్నారు.

# రాజకీయంగా ప్రతి వ్యక్తి పోటీలో ఉండాలి : మాజీ ఎంపీ వినోద్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** పదవులు శాశ్వతం కాదని.. రాజకీయంగా ప్రతి వ్యక్తి పోటీలో ఉండాలని మాజీ ఎంపీ వినోద్, కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా ఎంపీపీ, జడ్పీటీసీల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి వినోద్ పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా మనకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వినోద్ మాట్లాడుతూ కొంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీని విడవచ్చు కానీ.. ఉన్న వారందరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కేసీఆర్ సూచించారన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల తర్వాత తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని స్థానాల్లో గులాబీ జెండాను ఎగురవేస్తామన్నారు. కేసీఆర్ నాయకత్వాన ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ పార్టీ కోసం నాయకులు పనిచేయాలని, ప్రతిపక్ష పార్టీలు మీదనే ఎక్కువ ఆశలు ప్రజలకు ఉంటాయన్నారు. అన్ని డ్యాములు ఎండిపోయాయని.. నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. పార్టీలో ఉన్నవారిని ఆదుకుంటామని.. యువతకు పెద్దపీట వేస్తామన్నారు. కరీంనగర్ అంటే కేసీఆర్‌కు ఇష్టం, ప్రతి ఒక్కరూ కూడా కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీశ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ సునీల్ రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# కొత్త నేరచట్టాలు ప్రమాదకరం ఎన్నికల తర్వాత కొనసాగుతున్న మోబ్ లించింగ్ : అసదుద్దీన్

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై 7:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నేర చట్టాలు ముస్లింలు, అణగారిన వర్గాలు, దళితులు, నిజం మాట్లాడేవారిని లక్ష్యంగా చేసుకొని తెచ్చినవని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఈ చట్టాలు దుర్వినియోగం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో యుఎపిఎ చట్టాన్ని తేగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మద్దతు తెలిపాయని, ఇప్పుడు తెచ్చిన చట్టాలు అంతకంటే ప్రమాదకరమ ని ఆయనన్నారు. తప్పు చేసిన పోలీసులపై చర్యలకు సంబంధించి ఈ చట్టంలో లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత కూడా ముస్లింలపై మోబ్ లించింగ్ కొనసాగుతోందని, ఇప్పటి వరకు ఆరుగురు మోబ్ లించింగ్‌కు గురయ్యారని పేర్కొన్నారు. అమాయకులైన ముస్లిం యువత జైళ్లలో మొగ్గుతున్నారని, పేదరికం వల్ల వారు బయటికి రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం లాయర్లు కేవలం సంపాదనపై మాత్రమే దృష్టి సారించకుండా ఈ విషయమై కూడా ఆలోచించాలని, న్యాయవాద వృత్తిని ప్రాక్టీస్ చేయాలని సూచించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయనన్నారు. ప్రస్తుత పరిస్థితులు ఆందోళన క ల్గించేవిగా ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అసదుద్దీన్ మాట్లాడారు.



# తమిళనాడులో శాంతిభద్రతలు అదుపులో లేవన్న మాయావతి.. !

**తెలంగాణ వీణ/చెన్నై,జులై 7:** తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ఆ పార్టీ అధ్యక్షురాలు మాయావతి డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె పార్టీ సమన్వయకర్త ఆకాశ్ ఆనంద్ తో కలిసి చెన్నైలో ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాయావతి మాట్లాడుతూ.. ఆర్మ్ స్ట్రాంగ్ హత్య కేసు విచారణను తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోలేదన్నారు. అందువల్లే ఇప్పటి వరకూ ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయలేదని చెప్పారు. బాధితుడికి న్యాయం జరగాలంటే ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ ఘటనతో తమిళనాడులో శాంతిభద్రతలు అదుపులో లేవని తేలిపోయిందన్నారు. ఆర్మ్ స్ట్రాంగ్ హత్య వల్ల దళిత నేతలు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు.



# ఎమ్మెల్సీ ప్రభాకర్ రావును కలిసిన కర్క నాగరాజు



**తెలంగాణవీణ, కూకట్‌పల్లి:** హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎం యస్ ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, ఇటీవల హైదరాబాద్ ఎమ్మెల్సీ, ప్రభుత్వ మాజీ విప్ ఎం యస్ ప్రభాకర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు మర్యాదపూర్వకంగా ప్రభాకర్ రావుని ఆయన నివాసంలో కలిసి, శాలువాతో సత్కరించి, పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ప్రభాకర్ రావు మూడు సార్లు ఎమ్మెల్సీ గా హైదరాబాద్ ప్రజలకు సేవలందించారని . హైదరాబాద్ తొలి దళిత మేయర్ గా తన తండ్రి చేసిన సేవలను ఆదర్శనంగా తీసుకొని రాజకీయాలలో రానిస్తూ తిరిగి తన సొంత ఇంటికి వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ కార్యదర్శి సదామహేష్, జక్కుల అశోక్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎన్‌టి ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### - కార్పొరేటర్... కొడిచెర్ల మహేందర్



**తెలంగాణవీణ,కూకట్ పల్లి:** మూసాపేట్ వార్డు కార్యాలయంలో క్లావో ఈ ఎన్ టీ ఆండ్ వాస్కులర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మహేశ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ ఎన్ టీ ఉచిత వైద్య శిభిరంలో పాల్గొని ఆసుపత్రి యాజమాన్యాన్ని , వైద్యులను అభినందించిన మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, ఈ సందర్భంగా ఆయన మూసాపేట లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వారిని కోరిన వెంటనే నిర్వాహకులు అందుకు అంగీకరించడం హర్షణీయం అని పేర్కొన్నారు.

# షిర్డీ నగర్ కాలని సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్

**తెలంగాణవీణ, కూకట్ పల్లి...** ఆల్విన్ కాలని డివిజన్, ఆల్విన్ కాలనీ పరిధిలోని షిరిడి నగర్ కాలనీలో, విద్యుత్ మరియు డ్రైనేజ్ నాలాకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, షిరిడి నగర్ అసోసియేషన్ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకుని రాగా, కార్పొరేటర్ షిరిడి నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షిరిడి నగర్ లో ట్రాన్స్ఫార్మర్ మార్చాలన్న విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడామని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే కాలనీ అసోసియేషన్ ఆఫీస్ నిర్మాణం, ఓపెన్ నాలా క్లీనింగ్, చిన్న కల్వర్ట్ పెండింగ్ వర్క్స్ చేయవలసి ఉందని, వీటిని కూడా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తొందరలో సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, కాలనీ అధ్యక్షులు సి హెచ్ శ్రీధర్, జెనరల్ సెక్రటరీ డి.మూర్తి, అమరెందర్ రెడ్డి, ప్రవీణ్ సింగ్, సురేష్, సాయిబాబా, కరుణాకర్, సారంగపాని, శ్రీనివాస్ రావు, సాయి కుమార్, చంద్రమౌళి, అశోక్, రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ముప్పా సుబ్బయ్యకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పా సుబ్బయ్య శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది,విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం ఉదయం ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు తనతో పాటు నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తదితరులు ఉన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్య లకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## శేషజీవితం సంతోషంగా గడపాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు కార్మికుల శేషజీవితం సుఖమయం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మర్రి లక్ష్మిని ఆదివారం ఉర్దూఘర్ నందు జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ మర్రి లక్ష్మి 35 సంవత్సరాలు మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి ఉత్తమమైన సేవలందించారని ఆమె అనుభవాన్ని మున్సిపల్ శాఖ భవిష్యత్లో వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ శాఖా నుంచి లక్ష్మికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్లు త్వరితగతిన అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, సిపిఐ నాయకులు అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లి శేఖర్, ముత్తమ్మ, రాందాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా..శ్రీనగర్ కోనేరు వీధి!

- భయం భయంగా వాహనదారులు
- ఆదమరిస్తే ప్రమాదమే
- పట్టించుకోని అధికారులు
- మరమ్మత్తులు చేయాలని ప్రజల విజ్ఞప్తి










**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** ఈ దారి ప్రమాదానికి సూచిస్తుంది.. అయినప్పటికీ అధికారులకు కనిపించకపోవడం విచారకరం.. ఈ దారికి ఇరువైపులా డ్రైనేజీ ఉండగా అది సరిగా లేకపోవడం వల్ల ఆందోళన కలిగిస్తుంది.. ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ఎవరు పట్టించుకోకపోవడం దారుణం.. ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందించే పరిస్థితి ఉందంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత బస్ డిపో సమీపంలోని దివంగత మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు ఇంటికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా నిలుస్తుంది. శ్రీనగర్ ఒకటో లైన్ కి వెళ్లే ఈ దారి ప్రమాదానికి సూచికగా నిలుస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారి గుండా ద్విచక్ర వాహనాలు వెళ్తున్నప్పుడు వారంతా భయాందోళన చెందుతున్నారు. పొరపాటున ద్విచక్రం జారీ డ్రైనేజీల బండి పడితే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు డ్రైనేజీ సమస్య గత కొద్దిరోజులుగా కనిపిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే రహదారికి మరమ్మత్తులు చేయడంతో పాటు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని శ్రీనగర్ ఒకటో లైన్ వాహనదారులు ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం**






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం అన్నారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో టిబి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను ఎంపీడీవోలను పంచాయతీ సెక్రెటరీలను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానకాలంలో మలేరియా మెదడు వాపు డెంగీ చికున్ గున్యా టైఫాయిడ్ డయేరియా అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం ప్లాస్టిక్ ను తొలగించడం బ్లీచింగ్ ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆకు కూరలు కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశంను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డిటిసిఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత, జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా విభాగం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** కొత్తగూడెం మున్సిపల్ శాఖ పరిధిలోని కిన్నెరసాని నీటిపథకం విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో కిన్నెరసాని వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ప్రథమ మహాసభ ఆదివారం కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూకార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ హెల్త్ కార్డులు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని వీరి శ్రమకు తగిన వేతనం అమలు చేయాలనీ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అనారోగ్యం పాలుకాకుండా యూనిఫామ్ అందజేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలో కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, సీపీఐ నాయకులు నెరేళ్ల శ్రీనివాస్, పల్లపోతు సాయి, కార్మికులు గోపి, సురేష్ కార్మికుల పాల్గొన్నారు. అనంతరం యూనియన్ నూతనక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రబెల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, చాట్ల శైలు, ప్రధాన కార్యదర్శిగా రఫీ, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, కోశాధికారిగా మధుకర్ రెడ్డితో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## డ్రైనేజీ పొంగి పారుతున్న పట్టించుకొని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికార్లు





**తెలంగాణ వీణ, హైదరాబాద్:** గత పదిహేను రోజులుగా ఫూల్ బాగ్ చేమన్, శివాలయం పక్కకు మురుగు నీరు మెయిన్ రోడ్ పై పారుతున్నది గుడికి వెళ్ళే భక్తులకు,స్కూల్ వెళ్ళే స్టూడెంట్స్ అలాగే పాదచారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు,ప్రజలు అధికారులకు గత పది రోజులనుంచి కంప్లయింట్ ఇచ్చిన పట్టించుకునే దాఖలాలు కనిపించలేదు, ఈ కంప్లయింట్ అలియా బాద్ సెక్షన్, డివిజన్ 2(బి) కి వస్తుంది, గుడికి వచ్చే భక్తులు అలాగే స్కూల్ కు వెళ్ళే పిల్లల తల్లి తండ్రులు వాపోతున్నారు ఇలా ప్రతినిత్యం మురుగు నీరు పారడం వల్ల అక్కడ నివసించే నివ్వసితులు అనారోగ్యపాలు అవుతున్నమని వారి ఆవేదన చెందుతున్నారు, ఈ సమస్య గురించి ,డిప్యూటీ జనరల్ మేనేజర్ గారికి,మేనేజర్ మరియు సివెరెజ్ వర్క్ ఇన్స్పెక్టర్ సర్వ్ స్ గారికి తెలిపిన కంప్లయింట్ ఇచ్చిన ఎలాంటి స్పందన లేదు.

# పరుగులు చేసిన కూడా తనను బెంచ్‌కే పరిమితం చేశారు.. యువ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు



దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న కారణంతో టీమిండియా బ్యాట్స్మన్ ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించిన విషయం తెలిసిందే.క్రమంగా జట్టుకు కూడా దూరమయ్యాడు.గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియాపై ఇషాన్ కిషన్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌కు విశ్రాంతినివ్వడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశాడు. పరుగులు చేస్తున్నప్పటికీ తనను బెంచ్‌కే పరిమితం చేశారని ,ఇది క్రీడలో సహజమే అయినప్పటికీ ఏదో తప్పు జరుగుతుందని అనిపించిందని, అందుకే విరామం తీసుకోవాలనుకున్నట్టు వెల్లడించాడు. ట్రావెలింగ్ అలసట కూడా ఓ కారణమని తెలిపారు.అయితే, తనను తన కుటుంబం, కొంతమంది సన్నిహితులు తప్ప ఎవరూ అర్థం చేసుకోలేదు అని ఆవేదన చెందాడు. 'తిరిగి రావాలంటే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలనే నిబంధన ఉంది. నన్ను దేశవాళీ ఆడమనడం సమంజసంగా అనిపించలేదు అని అన్నారు. నేను క్రికెట్ ఆడే పరిస్థితులు లేకనే అంతర్జాతీయ క్రికెట్‌కు విరామం తీసుకున్నా. అలాంటప్పుడు నన్ను దేశవాళీ ఆడమనడం సరైందేనా?. క్రికెట్ ఆడే పరిస్థితే ఉంటే బ్రేక్ ఎందుకు తీసుకుంటాను అని ప్రశ్నించారు.గతంలో ఏం జరిగిందనే దాని గురించి తాను బాధపడటం లేదని, రాబోయే టోర్నీల కోసం ఫిట్‌గా ఉండటంపైనే దృష్టిపెట్టినట్టు తెలిపారు.

# ధోని ఫాన్స్ ఇక్కడ.. 100 అడుగుల కట్ అవుట్ సెలబ్రేషన్స్ మాములుగా ఉండదు...




భారతదేశంలోని చాలా మంది క్రికెట్ అభిమానులకు జులై 7న ఒక పెద్ద పండగానే చెప్పాలి.. ఎందుకంటే.,జులై 7 న భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని పుట్టినరోజు.ఈ రోజున ఎంఎస్ ధోని అభిమానులందరూ కూడా ఒక పండగలాగా సెలబ్రేట్ చేస్తూ ఉంటారు. ఇక ఈ క్రమంలో నేడు కూడా ధోని బర్త్ డే వేడుకలను చాలా గ్రాండ్ గా జరుగుతూన్నాయి. సోషల్ మీడియాలో ప్రతి ఒక్క క్రికెట్ అభిమానూలతోపాటు అన్ని రంగాల ప్రముఖులు ఎంఎస్ ధోని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉన్నారు.ఇకపోతే తెలుగు అభిమానులు మాత్రం వారి అభిమానాన్ని ప్రత్యేకంగా వేరే లెవెల్ లో చాటుకున్నారు. అసలు విషయానికి వెళ్తే..ఆంధ్రప్రదేశ్లోని నందిగామలో ఎంఎస్ ధోని 100 అడుగుల ఎత్తయిన కటౌట్ ను సిద్ధం చేసి క్రాకర్స్ కాల్చి మరి సెలబ్రేషన్స్ చేసుకుంటూన్నారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ధోని నాయకత్వంలో టీమిండియా 2007లో టి20 వరల్డ్ కప్ ఐసీసీ ట్రోఫీని సొంతం చేరుకుంది. అనంతరం భారత్ కు వన్డే ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ధోని అందించాడు.అలాగే ఎంఎస్ ధోని టెస్టు క్రికెట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా 60 మ్యాచ్‌లు ఆడగా అందులో ఇండియాన్ టీం 27 మ్యాచ్ లు విజయం సాధించింది. ఇది కాకుండా వన్డేల్లో టీమిండియాకు 200 మ్యాచ్‌లకు ధోనీ కెప్టెన్‌గా కూడా ఉన్నారు. టీ20 ఇంటర్నేషనల్‌లో టీమిండియా కెప్టెన్‌గా ఎంఎస్ ధోని 72 మ్యాచ్‌లు చేసారు. అంతేకాదు ఎంఎస్ ధోని కెప్టెన్‌గా వ్యవహరించి 5 సార్లు ఐపీఎల్ టైటిల్‌ను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు.ఇక 2020లో ధోనీ రిటైర్మెంట్ ఇచ్చిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ధోని తన అంతర్జాతీయ కెరీర్ లో 2004 – 2019 వరకు 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 144 ఇన్నింగ్స్‌ల్లో 38.09 సగటుతో 4876 పరుగులు తీసాడు. ఐకమరోవైపు వన్డేల్లో 50.57 సగటుతో 10773 పరుగులు జోడించాడు. కాగా., టీ20 ఇంటర్నేషనల్‌లో ధోనీ 37.60 సగటుతో 1617 పరుగులు, స్ట్రైక్ రేట్ 123 చేశాడు. ఇప్పటి వరకు మరే ఇతర బ్యాట్స్‌మెన్ ఈ ఫీట్ చేయలేకపోయాడు అంటే నమ్మండి. అందుకే మహేంద్రసింగ్ ధోని కి అంతమంది అభిమానులు ఉన్నారు.





# టీ20 ప్రపంచకప్ అందించిన అతనికి భారత రత్న ఇవ్వాలి: సునీల్ గవాస్కర్

టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024 విజయంలో కీలక పాత్ర పోషించిన దిగ్గజ క్రికెటర్, దివాల్ రాహుల్ ద్రవిడ్‌కు భారత రత్న ఇవ్వాలని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు.కెప్టెన్‌గా.. ఆటగాడిగా.. కోచ్‌గా ఎనలేని సేవలు అందించిన రాహుల్ ద్రవిడ్‌ను కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశాడు.అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన టీమిండియా.. సౌతాఫ్రికాను ఓడించి 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టైటిల్‌ను ముద్దాడింది. ఓటమెరుగని జట్టుగా టీ20 ప్రపంచకప్ అందుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది.టీమిండియా విజయం వెనుక హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పాత్ర ఎంతో ఉంది. గత సెప్టెంబర్‌లోనే అతని పదవి కాలం ముగియగా కెప్టెన్ రోహిత్ శర్మ విజ్ఞప్తితో అతను తన కోచింగ్ బాధ్యతలను ప్రపంచకప్ వరకు పొడిగించుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2021 అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ ద్రవిడ్.. రోహిత్ సేన అసాధారణ విజయంలో కీలక పాత్ర పోషించాడు.హెడ్ కోచ్‌గా టీమిండియాకు అద్భుతమైన ఫలితాలు అందించాడు. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టీమిండియాను విశ్వవిజేతగా నిలబెట్టాడు. కెరీర్‌లో ఏనాడు స్వార్థం చూపించలేదు.రాహుల్ ద్రవిడ్ అన్ని వర్గాలను అలరించిన వ్యక్తి. రాహుల్ ద్రవిడ్‌కు దేశ అత్యున్న పురస్కారం భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ చేద్దాం. భారత రత్న రాహుల్ ద్రవిడ్.. ఈ మాట వింటేనే అద్భుతంగా అనిపిస్తోంది. రాహుల్ ద్రవిడ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుదాం. మీరు కూడా నాతో చేయి కలపండి. రాహుల్ ద్రవిడ్‌కు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ ప్రభుత్వం ముందు ఉంచుదాం'అని సునీల్ గవాస్కర్ తన కథనంలో రాసుకొచ్చాడు.దేశ అత్యున్నత పురస్కారాన్ని క్రీడా రంగం నుంచి దిగ్గజ క్రికెటర్, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ మాత్రమే అందుకున్నారు. 2014లో అతనికి ఈ అత్యున్నత పురస్కారం లభించింది. ఈ అవార్డు అందుకున్న అతి పిన్నవయస్కుడిగా కూడా సచిన్ చరిత్రకెక్కారు.

# ప్రిక్వార్టర్స్‌లో జ్వెరెవ్

## - నంబర్‌వన్ స్వియాటెక్ అవుట్ - వింబుల్డన్ టోర్నీ



**లండన్:** గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్‌లో జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు.మరో వైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్‌పై అనామక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా (కజకిస్తాన్) సంచలన విజయాన్ని నమోదు చేసింది.శనివారం కూడా వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌లన్నీ ఆలస్యమయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్ పోరులో నాలుగో సీడ్ జ్వెరెవ్ 6-4, 6-4, 7-6 (17/15)తో కామెరాన్ నోరీ (బ్రిటన్)పై గెలుపొందాడు. తొలి రెండు సెట్లను అలవోకగానే గెలుచుకున్న జర్మనీ స్టార్‌కు మూడో సెట్లో నోరీ నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. దీంతో సెట్ ఫలితం తేల్చేందుకు టైబ్రేక్ అనివార్యమైంది.మిగతా మ్యాచ్‌ల్లో వుగో హంబెర్ట్ (ఫ్రాన్స్) 7-6 (11/9), 6-3, 6-7 (5/7), 7-6 (8/6)తో బ్రాండన్ నకషిమా (అమెరికా)ను, బెన్ షెల్టన్ (అమెరికా) 6-7 (4/7), 6-2, 6-4, 4-6, 6-2తో షపొవలోవ్ (కెనడా)ను ఓడించగా, ఈ సీజన్ ఆస్ట్రేలియా ఓపెన్ చాంపియన్, టాప్ సీడ్ యానిక్ సినెర్ (ఇటలీ)6-1, 6-4, 6-2తో కెక్మనొవిచ్ (సెర్బియా)పై అలవోక విజయం సాధించాడు.మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్లో ప్రపంచ నంబర్‌వన్, తాజా ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ ఇగా స్వియాటెక్ (పొలాండ్) 6-3, 1-6, 2-6తో యులివ పుతిన్‌త్సెవా (కజకిస్తాన్) చేతిలో కంగుతింది. మిగతా మ్యాచ్‌ల్లో జెలీనా ఒస్టాపెంకో (లాత్వియా) 6-1, 6-3తో బెర్నార్డ పెర (అమెరికా)పై సునాయాస విజయం సాధించింది.గత వింబుల్డన్ సెమీఫైనలిస్ట్ స్వితోలినా (ఉక్రెయిన్) 6-1, 7-6 (7/4)తో పదో సీడ్ జాబెర్ (ట్యూనీషియా)పై గెలుపొందగా, బార్బర క్రెజ్‌సికొవా (చెక్ రిపబ్లిక్) 6-0, 4-3తో జెస్సికా బౌజస్ మనెరో (స్పెయిన్)పై ఆధిక్యంలో ఉన్న దశలో మనెరో మ్యాచ్ నుంచి తప్పుకుంది. మనెరో ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ వొండ్రుసోవాపై సంచలన విజయం సాధించింది. ఎమ్మా రాడుకాను (బ్రిటన్) 6-2, 6-3తో తొమ్మిదో సీడ్ మరియా సకారి (గ్రీస్)ని కంగుతిని పించింది.ఈ సీజన్‌లో ఆస్ట్రేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌లలో సెమీఫైనలిస్టుగా నిలిచిన కోకో గాఫ్ (అమెరికా) 6-4, 6-0తో సోనే కర్తల్ (బ్రిటన్)పై గెలిచింది. పురుషుల డబుల్స్‌లో రెండో సీడ్ రోహన్ బోపన్న-ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ 3-6, 6-7 (4/7)తో ఫ్రాంట్‌జెన్-జెబెన్స్ (జర్మనీ) జంట చేతిలో ఓడిపోవడంతో వింబుల్డన్‌లో భారత్ పోరాటం ముగిసింది.సచిన్‌కు స్టాండింగ్ ఒవేషన్‌భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వింబుల్డన్ రాయల్ బాక్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. 'సెంట్రల్ కోర్టులోకి మళ్లీ మిమ్మల్ని ఆహ్వానించడం గర్వంగా ఉంది. మనతో క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ ఉన్నాడు' అని నిర్వాహ కులు ప్రకటించగా...ప్రేక్షకులంతా గౌరవభావం ప్రదర్శిస్తూ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

# రైనా పోరాటం వృథా.. పాకిస్తాన్ చేతిలో భారత్ ఘోర పరాజయం




వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్తాన్ జట్టు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఆదివారం(జులై 07) ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్..68 పరుగుల తేడాతో ఇండియా ఛాంపియన్స్‌ను చిత్తు చేసింది. తొలుత పాక్ 244 పరుగుల భారీ స్కోర్ చేయగా.. దాన్ని ఛేధించడంలో భారత బ్యాటర్లు చతికిలపడ్డారు. 175 పరుగులకే పరిమితమయ్యారు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. కమ్రాన్ ఆక్మల్ (77), షర్జీల్ ఖాన్ (72), సోహైబ్ మసూద్ (51) హాఫ్ సెంచరీలు చేయగా.. షోయబ్ మాలిక్ (25) విలువైన పరుగులు చేశాడు. ఫలితంగా, పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 243 పరుగుల భారీ స్కోర్ చేసింది.అనంతరం 244 పరుగుల భారీ చేధనకు దిగిన భారత బ్యాటర్లు ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. సురేశ్ రైనా (52బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్కడు ఒంటరి పోరాటం చేశాడు. మిగిలిన బ్యాటర్లలో అంబటి రాయుడు (39), రాబిన్ ఊతప్ప (22) కాస్త ఫర్వాలేదనిపించారు. నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి ఇండియా 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో.. షోయబ్ మాలిక్, వహాబ్ రియాబ్ మూడేసి వికెట్లు పడగొట్టారు.**మూడో స్థానంలో భారత్...**ఈ విజయంతో పాకిస్తాన్(3 మ్యాచ్‌ల్లో 3 విజయాలుబీ 6 పాయింట్లు) పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కూర్చొంది. ఇక 4 పాయింట్ల చొప్పున ఆస్ట్రేలియా, భారత జట్లు వరుసగా రెండు, మూడు స్థానాలలో ఉన్నాయి.

# సెమీఫైనల్లో ఫ్రాన్స్

## - షూటౌట్‌లో పోర్చుగల్‌పై విజయం - యూరో కప్ ఫుట్‌బాల్



**హాంబర్గ్:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ చాంపియన్ ఫ్రాన్స్ సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది.క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ 'షూటౌట్' ద్వారా మరో మాజీ విజేత పోర్చుగల్‌ను ఓడించింది. నిర్ణీత సమయంతో పాటు అదనపు సమయం ముగిశాక కూడా ఇరు జట్లు 0-0తో సమంగా నిలవగా షూటౌట్ అనివార్యమైంది.ఇందులో ఫ్రాన్స్ 5-3తో పోర్చుగల్‌పై విజయం సాధించింది. ఆల్‌టైమ్ గ్రేట్‌లలో ఒకడైన క్రిస్టియానో రొనాల్డో తన జాతీయ జట్టు తరపున ఆఖరి మ్యాచ్ ఆడేశాడు. ఆరో సారి యూరో కప్‌లో బరిలోకి దిగిన రొనాల్డో ముందే ఇది తనకు చివరి యూరో అని ప్రకటించాడు. 2026 వరల్డ్ కప్‌లో 41 ఏళ్లు ఉండే అతను వరల్డ్ కప్ ఆడే అవకాశాలు దాదాపుగా లేవు!పేరుకు రెండు పెద్ద జట్లే అయినా ఈ క్వార్టర్స్ పోరు పెద్దగా ఉత్కంఠ, మలుపులు లేకుండా సాగింది. ఇరు జట్లూ కూడా డిఫెన్స్‌కే ప్రాధాన్యనివ్వడంతో ఆటలో వేగం కనిపించలేదు. అటు రొనాల్డో, ఇటు ఎంబాపె కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. పోర్చుగల్ ప్లేయర్లలో బ్రూనో ఫెర్నాండెజ్, వితిన్హా కొట్టిన షాట్‌లను ప్రత్యర్థి గోల్‌కీపర్ మైక్ మెగ్నన్ నిలువరించగా...ఫ్రాన్స్ ఆటగాళ్లు రాండల్, కామవింగాలకకు గోల్స్ అవకాశం వచ్చినా కీపర్ రూబెన్ డయాస్‌ను దాటి బంతి వెళ్లలేకపోయింది.అదనపు సమయంలో రొనాల్డో కొట్టిన ఒక కిక్ కూడా గోల్ బార్ మీదనుంచి వెళ్లిపోయింది. ఇక ఆ తర్వాత ఇరు జట్లు జాగ్రత్తగానే ఆడాయి. షూటౌట్‌లో తొలి నాలుగు ప్రయత్నాల్లో ఫ్రాన్స్ తరపున డెంబెలె, ఫొఫానా, కౌండే, బార్కొలా గోల్స్ కొట్టగా...పోర్చుగల్ తరపున రొనాల్డో, బెర్నార్డో సిల్వ, న్యూనో మెండెస్ గోల్ సాధించగా జోవో ఫెలిక్స్ విఫలమయ్యాడు. దాంతో స్కోరు ఫ్రాన్స్ పక్షాన 4-3తో నిలిచింది.ఐదో షాట్‌ను కూడా ఫ్రాన్స్ ప్లేయర్ హెర్నాండెజ్ గోల్ సాధించి తమ జట్టును గెలిపించాడు. మరో క్వార్టర్ ఫైనల్లో స్పెయిన్ 2-1 తేడాతో ఆతిథ్య జర్మనీని ఓడించింది. శనివారం జరిగిన క్వార్టర్స్‌లో ఇంగ్లండ్ షూటౌట్‌లో 5-3తో స్విట్జర్లాండ్‌ను ఓడించి సెమీస్ చేరింది.

# 'హ్యాపీ బర్త్ డే' లెజెండ్..

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ 43వ వసంతంలో అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ తన ఇంట్లో మహీబాయ్‌తో కేకు కట్ చేయించాడు.ధోనీ పుట్టిన రోజు వేడుకల్లో అతడి భార్య సాక్షి సింగ్ (సైతం పాల్గొంది. కేక్ కట్ చేసి ధోనీకి తినిపించింది. ఆతర్వాత సాక్షి చేతులు జోడించి ధోనీకి నమస్కరించి.. కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకుంది. ధోనీ బర్త్ డే వీడియోను సాక్షి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో మహీ భాయ్ ఇది ఎగ్‌లెస్ కేకు కదా! అని అడుగుతాడు. ప్రస్తుతం ఆ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.



## ప్రభాస్ పెళ్లిపై సంచలన ప్రకటన చేసిన పెద్దమ్మ శ్యామలాదేవి..



ప్రభాస్ పెళ్లి ఎవర్ గ్రీన్ హాట్ టాపిక్. టాలీవుడ్ స్టార్స్ అందరూ వివాహం చేసుకున్నారు. వారికి పిల్లలు కూడా ఉన్నారు. నలభై ఏళ్ళు పైబడిన ప్రభాస్ మాత్రం పెళ్లి చేసుకోలేదు.ప్రభాస్ వివాహం పైఅనేక రూమర్స్ వినిపించాయి. ముఖ్యంగా హీరోయిన్ అనుష్క శెట్టిని ప్రభాస్ వివాహం చేసుకుంటాడనే ప్రచారం జరిగింది. బాహుబలి 2 విడుదల తర్వాత ఈ ప్రచారం మరింత జోరందుకుంది. అయితే ప్రభాస్, అనుష్క ఈ రూమర్స్ ఖండించారు. మేము స్నేహితులం మాత్రమే. మా పెళ్లిపై వస్తున్న వార్తల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.అన్ స్టాపబుల్ షోలో పాల్గొన్న ప్రభాస్ ని బాలకృష్ణ పెళ్లి విషయం అడిగారు. ఎప్పుడు వివాహం చేసుకుంటావని అడగ్గా ప్రభాస్ సిల్లీ సమాధానాలతో దాట వేశాడు. సల్మాన్ ఖాన్ వివాహం తర్వాతే నా పెళ్లి అన్నాడు ప్రభాస్. పిల్ల దొరకడం లేదని మరొక సమాధానం చెప్పాడు. ప్రభాస్ తీరు చూసిన అభిమానులు ఆయనకు పెళ్లి ఆలోచన లేదనే నిర్ణయానికి వచ్చారు.తాజాగా కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి చేసిన కామెంట్స్ మరోసారి ప్రభాస్ పెళ్లి పై చర్చ జరిగేలా చేశాయి. ఆమె మాట్లాడుతూ.. బాహుబలి 2 తర్వాత ప్రభాస్ కి విజయం దక్కదని చాలా మంది అన్నారు. కానీ కల్కి మూవీతో హిట్ కొట్టి చూపించాడు. అలాగే ప్రభాస్ కి కూడా పెళ్లి జరుగుతుంది. దానికి సమయం రావాలి. అప్పుడు ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటాడు అని ఆమె అన్నారు. శ్యామలాదేవి కామెంట్స్ బట్టి ఆమెకు కూడా స్పష్టత లేదు.మరోవైపు ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు.



## వామ్మో.. ఏం పిల్ల రా బాబు.. హీరోయిన్లకు ధీటుగా అమితాబ్ మనవరాలు..

బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఇటీవలే కల్కి 2898 ఏడీ మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ ప్రస్తుతం పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డ్స్ క్రియేట్ చేస్తుంది.ఇక మరోవైపు సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది బిగ్ బీ మనవరాలు నవ్య నవేలి నందా. ముకేశ్ అంబానీ, నీతా అంబానీ దంపతుల కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే.బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఇటీవలే కల్కి 2898 ఏడీ మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ ప్రస్తుతం పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డ్స్ క్రియేట్ చేస్తుంది. ఇక మరోవైపు సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది బిగ్ బీ మనవరాలు నవ్య నవేలి నందా.

## కెరీర్ పీక్స్?లో ఉన్నప్పుడే యాక్సిడెంట్.. ఓ రకమైన మైండ్?సెట్?లోకి వెళ్లిపోయాను.. నభా నటేశ్..



పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది హీరోయిన్ నభా నటేశ్. ఈ తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంది. కానీ ఉన్నట్లుండి లకు దూరమైపోయింది.చాలా కాలం తర్వాత ఇప్పుడిప్పుడే తిరిగి ల్లోకి ఎంట్రీ ఇస్తుంది. అయితే తాను లకు కొన్నాళ్లపాటు దూరకావడానికి కారణం యాక్సిడెంట్ అంటోంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ జరిగిందని..పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది హీరోయిన్ నభా నటేశ్. ఈ తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంది. కానీ ఉన్నట్లుండి లకు దూరమైపోయింది. చాలా కాలం తర్వాత ఇప్పుడిప్పుడే తిరిగి ల్లోకి ఎంట్రీ ఇస్తుంది.అయితే తాను లకు కొన్నాళ్లపాటు దూరకావడానికి కారణం యాక్సిడెంట్ అంటోంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ జరిగిందని.. భుజానికి తీవ్ర గాయం కావడంతో లకు బ్రేక్ ఇచ్చానని తెలిపింది. ప్రస్తుతం ప్రియదర్శి జోడిగా డార్లింగ్ అనే తో అడియన్స్ ముందుకు రాబోతుంది.ఈ ప్రమోషన్లలో నభా నటేష్ మాట్లాడుతూ.. కెరీర్ మంచి పీక్స్ లో ఉన్నప్పుడే యాక్సిడెంట్ జరిగిందని.. ఓ రకమైన మైండ్ సెట్ లోకి వెళ్లిపోయానని.. కానీ ఆపరేషన్ అయిన పదిరోజులకే షూటింగ్ లో పాల్గొన్నానని తెలిపింది. దీంతో తన హెల్త్ మళ్లీ ఎఫెక్ట్ అయిపోయిందని.. ఇంకో సర్జరీ జరిగిందని తెలిపింది.దీంతో తన శరీరానికి కచ్చితంగా రెస్ట్ ఇవ్వాలనిపించిందని.. అందుకే ఆరోగ్యం పై పూర్తిగా దృష్టి పెట్టి చాలా కేర్ తీసుకొని 6 నెలలపాటు విశ్రాంతి తీసుకున్నట్లు చెప్పుకొచ్చింది. ఫిజికల్‌గా ఫిట్ లేకుంటే లు చేయలేమని.. అందుకే సమయం తీసుకున్నానని, ఫిజికల్‌గా మెంటల్ గా స్ట్రాంగ్ అయ్యాకే మళ్లీ లు చేస్తున్నట్లు తెలిపింది.చాలా గ్యాప్ తర్వాత డార్లింగ్ తో అడియన్స్ ముందుకు వస్తున్నానని.. ఇస్మార్ట్ శంకర్ లాంటి కమర్షియల్ హిట్ తర్వాత డార్లింగ్ ఎందుకు చేస్తున్నావని చాలా మంది అడిగారు. కానీ ఇప్పుడు కంటెంట్ అనేది

న్యూకమర్షియల్ అని ప్రేక్షకులకు తెలుసు. కథ నచ్చి ఒప్పుకున్నానని తెలిపింది.

## అలాంటి తేడాలు చూడనంటున్న శ్రుతిహాసన్.! ఆయనతో ఫస్ట్ టైం..

"సీనియర్ ఏంటి? జూనియర్ ఏంటి? కథ ఎలా ఉంది? అందులో నా కేరక్టర్ ఏంటి? అనేది చూసుకోవాలిగానీ.." అని ఇప్పటికే చాలా సార్లు చెప్పేశారు నటి శ్రుతిహాసన్.లేటెస్ట్ గా ఆమె రజనీకాంత్‌తో నటిస్తున్న మూవీ కూలీ. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. ఈ షూటింగ్ కోసం ఇటీవల హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో రజనీకాంత్ దిగిన ఫుటేజ్ వైరల్ అయింది. ఇప్పుడు ఈ సెట్స్ లో శ్రుతిహాసన్ కూడా జాయిన్ అయ్యారు."సీనియర్ ఏంటి? జూనియర్ ఏంటి? కథ ఎలా ఉంది? అందులో నా కేరక్టర్ ఏంటి? అనేది చూసుకోవాలిగానీ..." అని ఇప్పటికే చాలా సార్లు చెప్పేశారు నటి శ్రుతిహాసన్. లేటెస్ట్ గా ఆమె రజనీకాంత్‌తో నటిస్తున్న మూవీ కూలీ. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. ఈ షూటింగ్ కోసం ఇటీవల హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో రజనీకాంత్ దిగిన ఫుటేజ్ వైరల్ అయింది. ఇప్పుడు ఈ సెట్స్ లో శ్రుతిహాసన్ కూడా జాయిన్ అయ్యారు.'తాను కూలీ సెట్లో ఉన్న సంగతిని పోస్ట్ చేసి, తర్వాత డిలీట్ చేశారు కమల్ డాటర్. రజనీకాంత్‌తో కలిసి శ్రుతిహాసన్ ఫస్ట్ టైమ్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. టాలీవుడ్‌లో సీనియర్ హీరోలతో జోడీ కట్టడం శ్రుతికి బాగా అలవాటే.గతేడాది చిరంజీవితో వాల్తేరు వీరయ్యలో నటించారు. బాలకృష్ణతో వీరసింహారెడ్డిలో జోడీ కట్టారు. సంక్రాంతికి బ్యాక్ టు బ్యాక్ ఇద్దరు సీనియర్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఓ వైపు సలార్ లో ప్రభాస్‌తో నటిస్తున్నారు..సీనియర్లతో స్క్రీన్ షేర్ చేసుకోవడం వల్ల కెరీర్ ఇబ్బందుల్లో పడుతుందనే భయం లేదా? అనే ప్రశ్న గతంలో ఎదురైంది శ్రుతికి. "నా పని తప్ప, పక్కవారి పనిని నేనసలు పట్టించుకోను. హీరోలు, వాళ్ల వయసు, వ్యక్తిగత వ్యవహారాలను పట్టించుకోవాల్సిన అవసరం ఏంటి? ఆ కథేంటి? అందులో నేను ఫిట్ అవుతానా? లేదా? అని ఆలోచిస్తే సరిపోతుంది కదా.నేను దేని గురించి ఓవర్‌గా థింక్ చేయను" అని సమాధానం ఇచ్చారు మిస్ హాసన్. ఇప్పుడు ఆమె కూలీలో రజనీకాంత్‌కి జోడీగా నటిస్తున్నారా? లేకుంటే కీలక పాత్రలో కనిపిస్తారా? అనే విషయం మీద ఇంకా క్లారిటీ లేదు. ఇటీవల లోకేష్ కనగరాజ్‌తో కలిసి 'ఇనిమే' అనే వీడియో సాంగ్స్ చేశారు శ్రుతిహాసన్.ఆ పరిచయంతోనే కూలీ కాన్సెప్ట్ వినగానే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఆల్రెడీ విడుదలైన కూలీ అనౌన్స్ మెంట్ వీడియోకి మంచి స్పందన వచ్చింది. సన్ పిక్చర్స్ ఈ ను తెరకెక్కిస్తోంది. కూలీ కాన్సెప్ట్ లోకేష్ కనగరాజ్ యూనివర్స్‌ని టచ్ చేస్తుందా? లేదా? అనే ఆసక్తి కూడా జనాల్లో ఉంది.



## మరోసారి వివాదంలో..



ఏదో వివాదాస్పద వ్యాఖ్యలతోనో, చర్యలతోనో వార్తల్లో ఉండే నటీమణుల్లో సమంత ముందు ఒంటారని చెప్పవచ్చు. ఈమె నటన, పెళ్లి, విడిపోవడం వరకూ అన్నీ వివాదాంశమే.ఇకపోతే ఇటీ వల మైయోసైటీస్ అనే అరుదైన వ్యాధికి గురైన సమంత దాని నుంచి బయట పడటానికి చాలానే కష్టపడ్డారు. పలు రకాల వైద్య చికిత్సలు పొందారు. అందుకోసం దేశ విదేశాలు వెళ్లొచ్చారు. ప్రస్తు తం ఆ వ్యాధి నుంచి బయట పడి మళ్లీ నటించడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. కాగా తాను పొందిన వైద్య చికిత్సా విధానం గురించి సమంత తన ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్ట్ చేసి వివాదాల్లో చిక్కుకున్నారు.ఆమె చెప్పిన వైద్య చికిత్స ప్రమాదకరమని ఓ వైద్యుడు పేర్కొనడంతో పాటు, ఇలాంటి తప్పుడు సలహాలను ఇచ్చిన నటి సమంతకు జైలు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన సమంత తాను రెండేళ్లుగా వైద్య నిపుణుల సూచనల మేరకు పొందిన వైద్యాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశానని, తాను పొందిన చికిత్స చాలా ఖరీదైనదని, ఉన్నత వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స పొందినట్లు తెలిపారు. అలాంటి ఖరీదైన వైద్యాన్ని అందరూ పొందగలరో లేదోనన్నారు. తాను పొందిన పలు వైద్య చికిత్సలు మంచి ఫలితాన్ని ఇవ్వలేదన్నారు.ప్రముఖ వైద్య నిపుణులు అందించిన చికిత్స సత్ఫలితాన్ని ఇవ్వకపోవడంతో వేరే వైద్య చికిత్స మార్గం కోసం ప్రయత్నించానన్నారు. అలా పలు పరిశోధనల తరువాతనే తాను వాడిన వైద్య చికిత్సా విధానం గురించి ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్ట్ చేశానని పేర్కొన్నా రు. ఒక సెలబ్రిటీగా కాకుండా, సగటు మహిళగా ఇతరులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతోనే వైద్య విధానాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశానని, వేరే ఏ దురుద్దేశం తనకు లేదని పేర్కొన్నారు. కాగా తాను సెలబ్రిటీని కావడం వల్లే విమర్శలు చేస్తున్నారని, తనను అరెస్ట్ చేసి జైలుకు పంపాలనడం బాధాకరం అని సమంత పేర్కొన్నారు. కాగా ఇప్పుడీ వార్త సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌గా మారింది.

## స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్.! బీ టౌన్ బడా హీరోస్ తో పాటు అలియా..

వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నారు మేకర్స్. ప్రస్తుతానికి ఈ యూనివర్స్‌లో సల్మాన్, షారూఖ్, హృతిక్ మాత్రమే మెయిన్ లీడ్స్‌గా కనిపించారు.తాజాగా ఈ యూనివర్స్‌లోకి ఇద్దరు లేడీ స్పైలను వెల్ కం చేస్తూ ఓ టీజర్ వదిలారు మేకర్స్. బ్లాక్ బస్టర్ పఠాన్ తరువాత స్పై యూనివర్స్‌కు తెర లేపారు యష్‌రాజ్ ఫిలింస్ మేకర్స్. గతంలో ఏక్తా టైగర్, టైగర్ జిందాహై, వార్ లు స్పై కాన్సెప్ట్‌తోనే వచ్చినా.. అన్ని ఒకే యూనివర్స్‌గా ప్రాజెక్ట్ అవ్వలేదు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో కొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నారు మేకర్స్. ప్రస్తుతానికి ఈ యూనివర్స్‌లో సల్మాన్, షారూఖ్, హృతిక్ మాత్రమే మెయిన్ లీడ్స్‌గా కనిపించారు. తాజాగా ఈ యూనివర్స్‌లోకి ఇద్దరు లేడీ స్పైలను వెల్ కం చేస్తూ ఓ టీజర్ వదిలారు మేకర్స్.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written